

ఉప్పల్ ఇండస్ట్రియల్ ప్రతినిధులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌నేత రాగిడి లక్ష్మారెడ్డి




నాచారంలో ఓటు తెలుసుకునే ప్లస్ పాయింట్ వద్ద ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

## బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో నేతలు

రామంతాపూర్, నవంబర్ 22 : ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ పార్టీ రాష్ట్ర నేత రాగిడి లక్ష్మారెడ్డి, నాయకులు బుధవారం లక్ష్మీనారాయణ కాలనీ,ఇండిస్ట్రీయల్ ఏరియాలో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు పోవాలంటే మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు ఓటువేసి గెలిపించాలన్నారు. ఈసందర్భంగా ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు అలెగ్జాండర్ , బి. సురేశ్‌లను ఆయన కలిసి ప్రభుత్వం రూపొందించిన ఇండస్ట్రియల్ పాలసీ వల్ల పారిశ్రామిక వేత్తలకు ఎంతో అనుకూలమైందని వివరించారు. 24 గంటల కరెంటు ఇస్తుందన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

***రామంతాపూర్ డివిజన్‌లో..***

రామంతాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం బీఆర్ఎస్ నేతలు ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలిస్తే ఉప్పల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు ఓటర్లకు వివరించారు. కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

***నాచారం డివిజన్‌లో..***

బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి ఓటు వేయాలని కోరుతూ నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ బుధవారం ప్రచారం చేశారు. కారుగుర్తుకు ఓటు వేయడం ద్వారా ఉప్పల్ అభివృద్ధిలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

***అభివృద్ధిలో భాగస్వాములు కావాలి..***

చర్లపల్లి, నవంబర్ 22 : సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌ను గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని భరత్‌నగర్, రెడ్డి కాలనీ, కుషాయిగూడ, తదితర ప్రాంతాల్లో ఆమె.. ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఉప్పల్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. డివిజన్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ అందించేందుకు ఇంటింటి ప్రచారంను ముమ్మరం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, పండాల శివకుమార్‌గౌడ్, కనకరాజుగౌడ్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, జాండ్ల సత్తిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సానెం రాజుగౌడ్, కోల నరేశ్, కొమ్ము రమేశ్, రెడ్డినాయక్, గిరిబాబు, కొమ్ము సురేశ్, ఆనంద్‌రాజుగౌడ్, ధనుంజయ్యగౌడ్, నయీం, ఎంకిరాల నర్సింహా, బాల్‌రాజు, సోమయ్య, ముత్యాలు, వెంకట్‌రెడ్డి, బొంత రాజు, వెంకటేశ్, నజీర్, సయ్యద్ అలీ, పుష్పలత, నవనీత, సత్తెమ్మ, లలిత, కాలనీవాసులు పాల్గొన్నారు.



హెచ్‌బీకాలనీ ఇందిరానగర్ ఫేజ్-1లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

***మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ..***

మల్లాపూర్, నవంబర్ 22 : ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిలు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం డివిజన్‌లోని ఇందిరా నగర్ ఫేజ్-1 కాలనీలో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాలనీ నాయకులు మాడిశెట్టి సుదర్శన్ గురుస్వామి, దుర్గారెడ్డి, శివరాజ్, జంపాల్‌రెడ్డి, నవీన్ గౌడ్, రమేశ్, కిషోర్, గణేశ్, సంతోశ్, కుమార్, మహేశ్, వంశీ, భరత్, సందీప్, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

***మల్లాపూర్ డివిజన్‌లో..***

ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్యాంక్‌కాలనీ, చండియానగర్, లింగమయ్యనగర్ కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

***బండారికి మద్దతుగా ప్రచారం..***

కాప్రా, నవంబర్ 22 : కాప్రా డివిజన్‌లో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా డివిజన్ బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఓల్డ్‌కాప్రా, సాయిబాబానగర్, సాయిరాంనగర్, నేతాజీనగర్, ఎల్లారెడ్డిగూడ, వంపుగూడ, నిర్మల్‌నగర్, సైనిక్‌పురి, తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ బూత్‌కమిటీ సభ్యులు ఇంటింటికీ తిరుగుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరిగిన ప్రగతిని వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే చేపట్టబోయే వినూత్న కార్యక్రమాలపై వారు ఓటర్లకు అవగాహన కలిగిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



మల్లాపూర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు



కాప్రా డివిజన్‌లో పథకాలను వివరిస్తూ ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



చర్లపల్లి డివిజన్, భరత్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, తదితరులు



రామంతాపూర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న



బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలిపి.. ఆయనను సన్మానిస్తున్న వడ్డెర కులస్తులు

## బండారికి వడ్డెర కులస్తుల మద్దతు

మల్లాపూర్, నవంబర్ 22 : వడ్డెర కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత న్యాయం కల్పిస్తూ అన్ని విధాలుగా ఆదుకుంటున్నదని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్, రాజీవ్‌నగర్ కాలనీ వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలర్స్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులు బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ.. కారు గుర్తుకు ఓటు వేస్తామని ఏక గ్రీవంగా తీర్మానం చేశారు. వడ్డెర కులస్తులకు సంక్షేమ సంఘం భవనం ఏర్పాటు చేయాలని వారు లక్ష్మారెడ్డిని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని వారికి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, బోదాసు రవి, వేముల భవానీ, సంఘం నాయకులు శివరాత్రి రాజయ్య, పల్లపు లింగయ్య, ఎల్లయ్య, రాజు, సంపత్, వెంకటయ్య, శంకర్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నేతలు



హబ్సిగూడ డివిజన్, వెంకట్‌రెడ్డి నగర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

రామంతాపూర్,నవంబర్ 22 : హబ్సిగూడ డివిజన్ వెంకట్‌రెడ్డి నగర్ కాంగ్రెస్, బీజేపీల నుంచి సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ రాష్ట్ర నేత రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు. పారుపల్లి హనుమంతారావు, పిసరి శంకర్, నాగుల శ్రీనివాస్, సుధాకర్, సుదర్శన్‌రెడ్డి, రంజిత్‌సింగ్, సునీల్, ప్రభావతిగుప్తా, కవిత, నిర్మల, శంకరయ్యగౌడ్, రమేశ్, సలీం, రాము, సంతోష్, మల్లారెడ్డితోపాటు 200 మంది బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన మ్యానిఫెస్టో ప్రజలకు అనుకూలంగా ఉందన్నారు. ఈ సందర్భం గా పార్టీలో చేరిన వారు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ బీవీ చారి, నాయకులు గడ్డం వెంకటసాయి, యాకాంత్‌రావు, శ్రీనివాస్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.


**SUMMONS**
**IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY O.S. NO. 815 OF 2020**

Between:
B.Manemma & Others ...Plaintiffs
AND
K.Kumar & others ...Defendants

To
18. P.Srinivas Reddy S/O. P.Vasudeva Reddy, aged about 43 years, Occ: Private service, R/o. 2-19-90, Kalyanapuri colony, Uppal, Hyderabad.
.....Defendant on. 18

Whereas the plaintiffs filed the above suit for partition & separate possession and the same stands posted on 11-12-2023 at 10.30 A.M for your appearance. If you fail to appear on the said date and time the matter will be heard and determined in expartee.

(BY ORDER OF THE COURT)
Sd/- **R. VINOD REDDY, B.SHANKARIAH,** Advocates,
182/3RT, Vijayanagar Colony, Hyderabad..500 057
**Cell: 9948341002**